www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 15 జులై 2025
5
చిత్తూరు

రిజిస్ట్రేషన్ కావడం లేదు..

తహశీల్దార్‌ను ఆశ్రయించిన జర్నలిస్టు కాలనీ వాసులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: 1979లో ప్రభుత్వ ఐటిఐ సమీపంలోని సంజయ్ నగర్ కాలనీ వద్ద జర్నలిస్టుల కాలనీ ఏర్పాటు చేసి 24 మందికి పట్టాలు మంజూరు చేశారు. సర్వేనెంబర్ 475/1, 470/1లో మంజూరు చేసిన ఇంటి పట్టాలు ప్రస్తుతం ప్రభుత్వ స్థలంగా రికార్డులో చూపుతున్నట్లు 12 ప్లాట్ల బాధితులు సోమవారం చిత్తూరు తహశీల్దార్‌ను ఆశ్రయించారు. రిజిస్ట్రేషన్లు, మున్సిపల్ అప్రూవల్, బ్యాంకు రుణాలు మంజూరు కావడం లేదని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

తహశీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న బాధితులు

నిర్ణీత గడువులోపు సమస్యలు పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా రీ ఓపెన్‌కి ఆస్కారం లేకుండా నాణ్యతతో పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన పి.జి.ఆర్.యస్ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా జాయింట్ కలెక్టరు జి.విద్యాధరి, ట్రైనీకలెక్టర్ నరేంద్ర పాడెల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో డిఆర్‌ఓ మోహన్ కుమార్, ఆర్డీవో శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కార వేదిలో వచ్చిన అర్జీలను నాణ్యతతో గడువులోగా పరిష్కారం చూపాలని, ఎలాంటి అలసత్వం ఉండరాదని తెలిపారు. పరిష్కారం చూపలేని అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి తెలపాలని ఆదేశించారు. ఈనెల 21వ తేదీన నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమంలో భూ సమస్యలు పరిష్కరించడానికి ప్రత్యేకచర్యలు చేపడుతున్నామని ఆరోజు సంబంధిత ఎమ్మార్వోలు, డిప్యూటీ తహశీల్దార్లు కచ్చితంగా నివేదికలతో రావాలని ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో 299 పిర్యాదులు అందగా అత్యధికంగా రెవెన్యూ 198, పోలీస్ 9, పంచాయతీరాజ్ 4, విద్యాశాఖ 7, ఐసిడిఎస్ 1, డిసేబుల్ వెల్ఫేర్ 5, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ 1, దేవదాయ శాఖ 1, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ 3, డిఆర్డిఏ 17, డ్వామా 5, విద్యుత్ శాఖ 5, పౌరసరసాల శాఖ 6, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ 4, పశుసంవర్ధక శాఖ 1, పట్టు పరిశ్రమల శాఖ 1, డిసిహెచ్ఎస్ 1, గురుకులం 14, డీఎం హెచ్ ఓ 1, భూగర్భ గనుల శాఖ 1, సర్వశిక్ష అభియాన్ 5, ఉద్యాన శాఖ 2, ఆర్ అండ్ బి శాఖ 2, ఎంపీడీవో వి. కోట 1, ఎల్ డి ఎం 2, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ 1, స్నాతక విద్య 1 వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను అందజేశారు.

ఫోటో: 7. ప్రజాసమస్యల ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దు : ఎస్పీ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ప్రజాఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పి మణికంఠ చందోలు ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలపై న్యాయం పొందేలా నిబద్ధతతో పని చేయాలన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, నేరుగా ఎస్పి, అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్, ఇంచార్జ్ అడ్మిన్ ఆర్.రాజశేఖర రాజుని చిత్తూరు డీఎస్పీ సాయినాథ్‌ని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయడమే లక్ష్యమని ఎస్పి తెలిపారు. ఈ ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని ప్రజలు న్యాయం పొందేలా చూడాలని సంబంధిత పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పి

నగరపాలక కార్యాలయంలో వినతుల స్వీకరణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరపాలక కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ ఆదేశాల మేరకు ఎంఈ వెంకట రామిరెడ్డి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించారు. క్షేత్రస్థాయి విచారణ చేసి సత్వరం పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. పీజీఆర్ఎస్‌లో అందే ప్రతి ఫిర్యాదుపై తప్పనిసరిగా క్షేత్రస్థాయి విచారణ చేసి నివేదిక సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ 5, రెవెన్యూ 4, పింఛను 2 చొప్పున మొత్తం 11 వినతులు అందాయి. ఏసీపీ నాగేంద్ర ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజల నుండి విన్నతులు స్వీకరిస్తున్న ఎంఈఈ వెంకటరామిరెడ్డి

వీవోఏలకు మూడేళ్ల కాలపరిమితి రద్దు చేయాలి

కలెక్టర్‌కి, పీడీకి సిఐటియు వినతి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వీవోఏలకు మూడు సంవత్సరాలు కాలపరిమితి రద్దు చేయాలని సోమవారం చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు, డిఆర్‌డిఏ పీడీకి సోమవారం ఏపీ వెలుగు యానిమేటర్స్ ఉద్యోగుల సంఘం నాయకులు సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారంలోకి వస్తే సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పి ఇప్పటివరకు ఒక సమస్య కూడా పరిష్కారం చేయకపోవడం దారుణమన్నారు. పోరాటం ఫలితంగా మెప్మాలకు మూడు సంవత్సరాల కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయడం అభినందనీయమని, అదేవిధంగా కూడా వీఓఏలకు మూడు సంవత్సరాలు కాలపరమితి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అన్ని రకాల యాప్లు ఇచ్చి పని ఒత్తిడి పెంచుతున్నదని అయితే నెట్వర్క్ లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉందన్నారు. ప్రతి వీవో వీవోఏకు 5జి సిమ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రూప్ ఇన్సూరెన్స్ రూ.10 లక్షలు ఇవ్వాలని, జెండర్ విధానాన్ని రద్దు చేయాలని, రాజకీయ వేధింపులు మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్‌లో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

పీడీకి వినతిపత్రం అందిస్తున్న యూనియన్ నాయకులు

వాగుల నిండా.. వ్యర్థాల కొండ..

- డంపింగ్ సమస్యలతో పూడుతున్న వాగులు
- జల ప్రవాహానికి అవాంతరాలు
- ఆందోళనలో ప్రజలు

పారిశుద్ధ్య సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడకూడదని ఉద్దేశ్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడుతోంది. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం పారిశుద్ధ్యం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. పారిశుద్ధ్యం శుభ్రం చేయడంతో పాటు చెత్తాచెదారాన్ని వేయడానికి సరైన డంపింగ్ యార్డులు లేకపోవడంతో ఎక్కడపడితే అక్కడ చెత్తకుప్పలు పేరుకు పోతున్నాయి. సేకరించిన చెత్తను సమకూర్చడానికి ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజాశక్తి- పూతలపట్టు: రోజురోజుకీ పేరుకుంటున్న వ్యర్థాలు వాగుల మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. మేజర్ పంచాయతీ పూతలపట్టులో ప్రత్యేక డంపింగ్ యార్డ్ లేక సేకరించిన చెత్త తరలింపునకు నానా తిప్పలు పడుతుంటే సంపద తయారీ కేంద్రం లేక వాగుల అభివృద్ధి పనులు జరుగుతున్న వేళ కొన్నిచోట్ల వ్యర్థాల గుట్టలు బయటపడుతుంటే అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా స్థానిక మండల కేంద్రంలో సేకరించిన చెత్తను భీమా నది ఒడ్డున భారీగా డంపింగ్ చేస్తున్నారు. డంపింగ్ చేసిన చెత్తకు నిప్పు పెట్టడం వలన వాతావరణ కాలుష్యం కూడా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుంది.

ప్రత్యామ్నాయం దొరక్క..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్వచ్ఛతపై పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరించారు. నివాసాల నుంచి సేకరిస్తున్న వ్యర్థాలను నిత్యం ట్రాక్టర్లు రిక్షాల ద్వారా బయటకు తరలిస్తున్నారు. పూతలపట్టు నియోజకవర్గం లో మొత్తం 25 పంచాయతీలు ఉండగా 12 కేంద్రాల్లో మాత్రమే డంపింగ్ యార్డులు పనిచేస్తున్నాయి. కొన్నిచోట్ల డంపింగ్ యార్డులు ఉన్న అలంకారప్రాయంగా మారాయి. గత కొన్ని సంవత్సరాలుగా పూతలపట్టు మండల కేంద్రంలో డంపింగ్ యార్డ్ లేకపోవడంతో చెత్త గుట్టలు ఎక్కడపడితే అక్కడ పేరుకుపోతున్నాయి.

పరపాటిగా మారింది..

వ్యర్థాలతో సంపద తయారు చేయాలన్న అందుకు పరిస్థితులు కొన్ని కేంద్రాలలో అనుకూలించడం లేదని వార్తలు వినిపిస్తున్నాయి. కొన్నిచోట్ల రెండు మూడు రోజులపాటు సేకరించిన చెత్తతో డంపింగ్ యార్డులు నిండిపోతున్నాయి. దాని నుంచి వానపాములు ఎరువుల తయారీకి దాదాపు మూడు నెలల సమయం పడుతుంది. ఈలోగా వచ్చేదంతా తిరిగి వాగుల్లో పోయాడమే పరిపాటిగా మారింది. వందల టన్నుల వ్యర్థాలను నిల్వ చేయగలిగిన ప్రాంతాలను ఎంపిక చేయడం ద్వారానే సమస్య పరిష్కారం అవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఎంపీఎఫ్‌సి గోడౌన్‌లకు మౌలిక వసతులు

జిల్లాలో రైతులకు సరిపడే ఎరువులు సిద్ధంగా ఉన్నాయి: కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: అన్ని ఎంపిఎఫ్‌సి గోడౌన్ ఐదు రోజుల లోపల మౌలిక వసతుల కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో జిల్లా కోపరేటివ్ డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో గోడౌన్లను వినియోగంలోకి తీసుకురావడానికి చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విద్యాధరి, జిల్లా సహకార అధికారి లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో ఎంపిఎఫ్‌సి గోదాముల మొదటి దశలో మంజూరు చేయబడిన 40 గోదాముల్లో, ఇప్పటివరకు 27 గోదాముల నిర్మాణం పూర్తి అయ్యిందని మిగిలిన 13 గోదాముల్లో, 4 గోదాములు నిర్మాణంలో ఉన్నాయని, 9 గోదాములకు ఇంకా పనులు ప్రారంభం కాలేదని తెలిపారు. వివిధ కారణాల వల్ల 10 గోదాములకు రవాణా వాహనాల రాకపోకలకు రహదారి అభివృద్ధి, విస్తరణ అవసరమని, పూర్తయిన 27 గోదాములన్నింటికీ నీరు, విద్యుత్ సౌకర్యం ఐదు రోజు లోపల పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. పంటలు సాగును బట్టి రైతు సేవాకేంద్రాలలో ఎరువుల అందుబాటులో ఉంచడం జరుగుతుందని, జిల్లాలోని సహకార సంఘాల ద్వారా పెట్రోల్ బంకులు, పిఎం జన ఔషధ కేంద్రాలు ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. చిత్తూరు, జీడి నెల్లూరు, పలమనేరు, చౌటుగుంట ఏరియా ఆసుపత్రులలో ఈకేంద్రాలు ఏర్పాటు చేయడానికి చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

కోఆపరేటివ్ అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ఫిజియోథెరపీ రంగంలో ఆవిష్కరణలు

వర్క్‌షాపులో మాట్లాడుతున్న వైస్ ఛాన్సలర్ వినోద్ భట్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

ఫిజియోథెరపీ రంగంలో స్టార్టప్‌లు, మేధోసంపత్తి హక్కులపై అవగాహన కల్పించేందుకు అపోలో యూనివర్సిటీ వేదికైంది. థెరపీ టు టెక్: ఫిజియో స్టార్టప్‌లు, మేధోసంపత్తి అవగాహన అనే అంశంపై రెండు రోజుల వర్క్‌షాప్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని అలైడ్ హెల్త్ సైన్సెస్ విభాగం, స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ఆధ్వర్యంలో డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి నాలెడ్జ్ సెంటర్ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నారు. వర్క్‌షాప్‌ను ప్రారంభించిన వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్.వినోద్ భట్ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య రంగంలో ఇప్పుడు ఆవిష్కరణల యుగం నడుస్తోందని, ఫిజియోథెరపీ విద్యార్థులు కూడా స్టార్టప్‌లు స్థాపించి సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. మేధోసంపత్తి హక్కులపై అవగాహన ఉండటం అత్యంత కీలకమని, ఈ వర్క్‌షాప్ ద్వారా వారికి ప్రేరణ కలుగుతుందన్నారు. వర్క్‌షాప్‌లో బెంగళూరు కపానిధి కాలేజ్‌కు చెందిన డాక్టర్ ప్రసన్న మోహన్, కోయంబత్తూరు నెహ్రూ కాలేజ్‌కు చెందిన డాక్టర్ సిన్తియా బెనడిక్ట్‌లు రెసోర్స్ పర్సన్స్‌గా పాల్గొన్నారు. అలాగే స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ డీన్ డాక్టర్ భాస్కర్‌రెడ్డి, అపోలో కాలేజీ ఆఫ్ ఫిజియోథెరపీ ప్రిన్సిపల్ డాక్టర్ వి.కిరణ్, ఆర్గనైజర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎంఎల్.రమ్యకష్ణ, హాజరయ్యారు.

నామమాత్రంగా సర్వసభ్య సమావేశం

ఖాళీగా దర్శనమిచ్చిన కుర్చీలు

ప్రజాశక్తి- పూతలపట్టు: గతంలో ఎన్నడూ లేని విధంగా సోమవారం పూతలపట్టు ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశాన్ని అత్యంత నామమాత్రంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరు కాకపోవడంతో సమావేశంలోని కుర్చీలన్నీ ఖాళీగా దర్శనమిచ్చాయి. అధికారులు సైతం వచ్చామా.. వెళ్ళామా.. అన్న రీతిలో తమ కార్యక్రమాలను మమా అనిపించారు. కొన్ని శాఖల అధికారులు అయితే తమ శాఖలకు సంబంధించిన వివరాలను సమావేశంలో తెలపాల్సి ఉండగా ఒకటి రెండు మాటలతోనే ముగించేశారు. సాధారణంగా సర్వసభ్య సమావేశం జరుగుతుండగా ఇతరులకు ప్రవేశం ఉండదు. అలాంటిది సోమవారం జరిగిన సమావేశంలో ఒక ప్రైవేటు కర్మాగారని చెందిన ఉద్యోగ సిబ్బంది నలుగురు నేరుగా వచ్చి సమావేశంలో కూర్చోవడంతో సభ్యులంతా ఆశ్చర్యంగా చూశారు. దీనిపై కొందరు అభ్యంతరం వ్యక్తం చేయడంతో తిరిగి వారిని బయటికి పంపించేశారు. కర్మాగారంలో ఉద్యోగ అవకాశాలు ఉన్నందున విషయాన్ని సభ్యులకు తెలియజేయడానికి వచ్చారని అధికారులు వివరించడంతో సమస్య కాస్త సద్దుమణిగింది. కార్యక్రమంలో ఎంపీపీ కుమారి, ఎంపీడీవో హరికృష్ణ, జడ్పిటిసి దేవిక, తహశీల్దార్ రమేష్ బాబు, వైస్ ఎంపీపీ ద్వారకనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

కుప్పంలో ఫేక్ వీడియో హల్‌చల్

తప్పుడు ప్రచారం కోసం డ్రామా ఆడిన సురేష్‌పై కేసు

ప్రజాశక్తి- శాంతిపురం: మండల పరిధిలోని తమ్మిగానిపల్లి కర్లఘట్ట గ్రామానికి చెందిన ఒక మహిళను కరెంటు పోల్‌కు కట్టివేసినట్లుగా ఉన్న వీడియో ఒకటి సోమవారం సోషల్ మీడియాలో హల్ చల్ చేసింది. ఈ ఘటనపై విచారణ చేపట్టిన రాళ్ళబుదుగురు ఎస్ఐ నరేష్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తమ్మిగానిపల్లి గ్రామానికి చెందిన మునెప్ప అనే వ్యక్తికి ఇద్దరు భార్యలు మునెమ్మ, గంగమ్మ. మునెప్ప ఆరోగ్యం సరిగా లేక, ఈనెల 5వ తేదీన మరణించారు. ఆయన అంత్యక్రియలు 6వ తేదీ ఆదివారం నిర్వహించారు. ఈ నేపథ్యంలో గంగమ్మ కుమారుడు సురేష్, సోమవారం ఉదయం తన తల్లిని (గంగమ్మను) కరెంటు పోల్ వద్ద నిలబెట్టి, డ్రిప్ పైప్ చుట్టి వీడియో తీసి ఫేస్బుక్‌లో పోస్ట్ చేశాడు. ఆ వీడియోలో ఆస్తి తగాదాల నేపథ్యంలో తన పిన్నమ్మ కుమారుడు మంజునాథ్ ఇలా చేశాడని ఆరోపించాడు. అయితే పోలీసుల విచారణలో మంజునాథ్ సంఘటన జరిగిన సమయంలో అక్కడ లేడని, మునెమ్మ కుమార్తెలు మాత్రం అక్కడే ఉండి గడ్డి కోస్తూ ఉన్నారని, వారందరి సమక్షంలోనే జరిగిందని తేల్చారు. ఎస్ఐ ఘటన స్థలాన్ని పరిశీలించి గంగమ్మ కరెంటు పోల్ దగ్గర ఉండగా, డ్రిప్ పైప్ చుట్టి ఉన్నారు కానీ ఆమెను కట్టివేయలేదని, ఈ వీడియో పూర్తిగా ఆస్తి సంబంధిత తగాదాల నేపథ్యంలో వారు సృష్టించిన డ్రామా మాత్రమేనని స్పష్టమవుతోందన్నారు. దీనికి ఎటువంటి బాహ్యహస్తం లేదని, ఇది కుటుంబీకుల మధ్య తలెత్తిన సమస్య కారణంగానే జరిగిందని, వారికి వారే క్రియేట్ చేసిన పని అని ఎస్సై తెలిపారు.

వెబ్ ల్యాండింగ్ ప్రక్రియను ఆర్డీవోలు పర్యవేక్షించాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ విద్యాధరి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వెబ్ లాండింగ్ ప్రక్రియను తహశీల్దార్లతో సమన్వయం చేసుకొని ఆర్డీవోలు స్వయంగా పర్యవేక్షించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి ఆదేశించారు. సోమవారం జిల్లా సచివాలయంలోని జేసీ ఛాంబర్ నుంచి పీజీఆర్ఎస్ దరఖాస్తుల పెండెన్సీ, ఇంటి పట్టాలు, సీసీఆర్‌సీ కార్డులు పంపిణీ, జాయింట్ ఎల్‌పిఎంలపై డిఆర్‌ఓ మోహన్ కుమార్‌తో కలిసి ఆర్డీవోలు, తహశీల్దార్లతో జేసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ వెబ్ ల్యాండింగ్ సంబంధించి తహశీల్దార్ల నుండి ఒరిజినల్ ఫైల్స్‌ని తెప్పించుకొని ఆర్డీవోలు తమ కార్యాలయంలో స్వయంగా పరిశీలించి కలెక్టరేట్‌కు పంపాలన్నారు. ఈ ప్రక్రియకు అదనపు సిబ్బంది అవసరమైతే మండలాల నుండి సిబ్బందిని కేటాయించుకోవాలాన్నారు. అర్జీదారులను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా స్లాట్లు ఇచ్చి దరఖాస్తులను స్వీకరించాలన్నారు. రీ సర్వేకు సంబంధించి జిల్లాలో మొదటి దశలో 31 గ్రామాలలో ప్రక్రియ చేపట్టడం జరిగిందని, రీ సర్వే పూర్తి అయిన గ్రామాలకు సంబంధించి ఆర్‌ఓఆర్‌లను ఆర్డీవోలు వెంటనే పబ్లిష్ చేయాలని, మిగిలిన గ్రామాలలో తహశీల్దార్లతో సమన్వయం చేసుకొని ఆర్డీవోలు నెలాఖరు లోపు 13 నోటిఫికేషన్ పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గత రెండు నెలల నుండి ఎఫ్‌పి షాపుల వద్దనే రేషన్ పంపిణీ చేపట్టడం జరిగిందని, సివిల్ సప్లై అధికారులు డీలర్లతో సమీక్ష చేసుకొని వృద్ధులు, వికలాంగులకు ఇంటింటి రేషన్ పంపిణీ ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. అంగన్వాడీ స్కూల్‌లకు రేషన్ పంపిణీలో భాగంగా డీఎస్‌ఓ, డిఎంలు స్టేజ్ 2 కాంట్రాక్టర్ల ద్వారా నెలాఖరులోపు రేషన్ పంపిణీకి చర్యలు చేపట్టాలన్నారు. మండలాలలో తహశీల్దార్లు సిడిపిఓలతో సమన్వయం చేసుకొని రేషన్ అందని అంగన్వాడీ కేంద్రాలను ఎఫ్‌పి షాపులతో మ్యాపింగ్ చేసి రేషన్ అందించాలన్నారు. మ్యుటేషన్ సంబంధించి బి ఎండ్ ఎస్ ఎల్ ఎ స్థాయిలోని దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఇంటి పట్టా కొరకు అందిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన లబ్ధిదారులు గుర్తించి, ఇంటి పట్టా మంజూరు కొరకు సిఫార్సు చేయాలని ఆదేశించారు. జీవో ఎంఎస్ 30 ద్వారా భూమి ఆక్రమించుకున్న వారిలో అర్హులైన లబ్ధిదారులకు భూమి క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. తహశీల్దార్లు గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి జాయింట్ ఎల్‌పిఎం దరఖాస్తులను పురస్కరించాలని తెలిపారు. డిస్ట్రిక్ట్ ల్యాండ్స్ అండ్ సర్వే ఏడి జయరాజ్, డీఎస్‌ఓ శంకరన్, డిప్యూటీ కలెక్టర్లు అనుపమ, విజయలక్ష్మి, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ దుర్వినియోగం కాకుండా చర్యలు

ఆగస్టు నెలలో రైతుల ఖాతాలోకి జమ: కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

తోతాపురి మామిడి రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకునే విధంగా రూ.4లను సబ్సిడీ రూపంలో మామిడి రైతులకు అందించనున్న నేపథ్యంలో ఆర్థిక సహాయం దుర్వినియోగం కాకుండా రైతులు సరైన విధానంలో అందేలా మండల అగ్రికల్చర్, హార్టికల్చర్ అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సోమవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరం నుండి మామిడి రైతులకు అందించాల్సిన సబ్సిడీ పై మండల అగ్రికల్చర్, హార్టికల్చర్ అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరితో కలిసి జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు దాదాపు మూడు లక్షల మెట్రిక్ టన్నుల తోతాపురి మామిడి రైతుల నుండి గుజ్జు పరిశ్రమలకు అందించడం జరిగిందని, కుప్పం పలమనేరు నియోజకవర్గాల నుండి మామిడి సేకరణ జరుగుతున్నదని, మరో 10 నుండి 15 రోజులు మామిడి సేకరణ ఉండవచ్చని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు సేకరించిన మామిడికి రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న రూ.4ల సబ్సిడీ మొత్తం రూ.120కోట్లు రైతులు ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. తోతాపురి మామిడి రైతులకు ఇబ్బంది కలగకుండా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న సబ్సిడీ దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత మండల అధికారులపై ఉందని తెలిపారు. జూన్ నెల వరకు సేకరించిన మామిడికి సంబంధించి సబ్సిడీ జూలై నెలలో, అలాగే జూలై నెలలో సేకరిస్తున్న మామిడికి సంబంధించి సబ్సిడీ ఆగస్టు నెలలో రైతుల ఖాతాలోకి జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు రైతుల ద్వారా సేకరించిన మామిడికి సంబంధించి రైతుల వివరాలు, వారు ప్రాసెసింగ్ యూనిట్లకు అందించిన మామిడి వివరాలను జాబితా రూపంలో తయారుచేసి మండల హార్టికల్చర్ అధికారులకు అందించడం జరిగిందని తెలిపారు. జిల్లా స్థాయిలో సేకరించి పంపిన రైతుల వివరాలు, తోతాపురి మామిడి తూకం, తదితర వివరాలను అధికారులతో సమన్వయం చేసుకొని రైతుల వద్దకు క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించి సరిచూసుకోవాలన్నారు. రైతుల బ్యాంకుల ఖాతాలకు సంబంధించి బ్యాంక్ డీటెయిల్స్, ఐఎఫ్ఎస్‌సి కోడ్‌లు, ఈక్రాప్ పంటను పరిశీలించాలని తెలిపారు.

మామిడి సిబ్సిడీపై అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

అగమ్యగోచరం!

- చదువులు సాగేదెట్టా?
- బడి బహిష్కరించి విద్యార్థుల నిరసన
- రెండు కిలోమీటర్ల దూరంలోని మోడల్ స్కూలుకు పంపలేమని పిల్లల తల్లిదండ్రుల ఆవేదన

అగ్రహారం దళితవాడ పాఠశాల టీచరు రంజిత్‌కుమార్

చదువుకు దూరమైన అగ్రహారం దళితవాడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: ఇటీవల ప్రభుత్వం చేపట్టిన విద్యా సంస్కరణల్లో భాగంగా మండలంలోని అగ్రహారం దళితవాడ ప్రాథమిక పాఠశాలను పక్క పంచాయతీలోని కొత్త వెంకటాపురం మోడల్ స్కూలులో విలీనం చేశారు. దీంతో ఆ గ్రామ దళితవాడ పాఠశాల విద్యార్థులు పాఠశాలకు వెళ్లడం మానివేసి నిరసన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మోడల్ స్కూలు తమ గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరం వుందని తమ పిల్లలను అక్కడికి పంపలేమని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. దీనిపై కలెక్టర్‌కు, ఎంఈవోకు, ఇటీవల మండలానికి పర్యటనకు వచ్చిన మంత్రులకు వినతిపత్రాలు అందించామని అయినా ఎలాంటి స్పందన లేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఓ వైపు విద్యా సంవత్సరం ప్రారంభమై నెల పైన అవుతోందని తమ పిల్లల విద్య ముందుకు సాగడం లేదని , తమ గ్రామ పాఠశాలను యథావిధిగా కొనసాగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

అగమ్యగోచరం!

గంగాధర నెల్లూరు మండలం పాత వెంకటాపురం పంచాయతీ అగ్రహారం దళితవాడ ప్రాథమిక పాఠశాల ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతోంది. విద్యాశాఖ కొత్తగా తీసుకున్న సంస్కరణలు కారణంగా కొత్త వెంకటాపురం పాఠశాలను మోడల్ స్కూల్‌గా ఎంపిక చేశారు. అయితే ఈ స్కూలుకి విద్యార్థుల సంఖ్య తగినంత లేదనే కారణంతో పక్క పంచాయతీలోని అగ్రహారం దళితవాడ పాఠశాలలో చదువుతున్న 3,4,5 తరగతుల విద్యార్థులను తీసుకెళ్లి మోడల్ స్కూలులో కలిపారు. తమ దళితవాడలోని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను తల్లిదండ్రులు అనుమతి లేకుండా మోడల్ స్కూల్ పేరుతో తమ స్కూలుని ఎలా విలీనం చేస్తారు?' అని వారు ప్రశ్నిస్తున్నారు. 'మా పిల్లలు వేరే గ్రామానికి వెళ్లి చదువుకోవాల్సిన అవసరం ఏముంది?' అంటూ నిలదీస్తున్నారు. 'మా దళితవాడ పిల్లలు మా దళిత వాడలోనే చదువుకోవాలి..' అంటూ మండలంలోని అగ్రహారం దళితవాడకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు గత నెలలో పాఠశాల ముందు విద్యార్థులతో కలిసి నిరసన తెలిపామన్నారు. ఈ విషయమై తమ పాఠశాలలో చదివే విద్యార్థులు మోడల్ స్కూల్‌కి వెళ్లకుండా యథాతథంగా కొనసాగించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని

అగ్రహారం దళితవాడలో మాట్లాడుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు

అగ్రహారం దళితవాడలోని ప్రాథమిక పాఠశాల

ఇప్పటికే ఎంఈఓ, డిఈఓ , జాయింట్ కలెక్టర్, కలెక్టర్, ఎమ్మెల్యే థామస్‌ను కలిసి తమ పిల్లలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు వివరించినా న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు రోజుల క్రితం నెల్లేపల్లిలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రాంప్రసాద్ రెడ్డికి వినతి పత్రం అందించామని తెలిపారు.

చదువులు సాగేదెట్టా?

అగ్రహారం దళిత వాడలో దాదాపు 34 మంది గత ఏడాది పాఠశాలలో విద్యార్థులు ఉండగా, ఈసారి తమ పాఠశాలలో చదివే 23 మంది విద్యార్థులను కొత్త వెంకటాపురం మోడల్ స్కూలులో కలిపేశారని తెలిపారు. ప్రస్తుతం ఒకటి , రెండు తరగతులకు చెందిన విద్యార్థులు తొమ్మిది మంది మాత్రమే మిగిలారని అందువల్ల ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న తమ పాఠశాలను భవిష్యత్తులో మూసివేయరని గ్యారెంటీ ఏముందన్నారు. తమ దళిత వాడలో దాదాపు 150 ఇల్లులు ఉండగా వారిలో 34 మంది పిల్లలు చదువుకుంటున్నారని. తమ పిల్లలు కొత్త వెంకటాపురం మోడల్ స్కూల్ కలిపేసి నందుకు నిరసనగా గత నెల 12 తేదీ నుండి ఇప్పటి వరకు 36 రోజులు పాటు స్కూలు పంపించకుండా నిరసన తెలుపుతున్నామన్నారు. వారి చదువులు కుంటుపడుతాయని, ఈ విషయమై వెంటనే ప్రజాప్రతినిధులు ,ఉన్నతాధికారులు పట్టించుకోవాలని తమ పిల్లలకు న్యాయం చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఇంత నిర్లక్ష్యం వహిస్తే ఎలా?

పాత వెంకటాపురం పంచాయతీ అగ్రహారం దళితవాడలో చదివే విద్యార్థులు 36 రోజులుగా స్కూలుకు వెళ్లకుండా విద్యకు దూరమయ్యారు. మా పిల్లల విద్య కొనసాగేదెలా? . ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులకు మా సమస్యను ఎన్నిసార్లు విన్నవించినా పరిష్కారం కాకపోతే పిల్లల విద్య సాగేదెలా? మోడల్ స్కూలులో విలీనం రద్దు చేసి యథా ప్రకారంగా తమ దళితవాడలో పాఠశాలకు ఒకటి నుండి ఐదు వరకు తరగతులు బోధించేలా తగిన చర్యలు తీసుకోవాలి.

-మైకల్ రాజ్ (చిన్న) , విద్యా కమిటీ ఛైర్మన్, అగ్రహారం దళితవాడ, జిడి నెల్లూరు మండలం.

బంగారమ్మ ఆలయ హుండీని లెక్కిస్తున్న దృశ్యం

బంగారమ్మ ఆలయ హుండీ లెక్కింపు

రూ.1లక్ష 36 వేల ఆదాయం

ప్రజాశక్తి - కార్వేటినగరం: కార్వేటినగరం బంగారమ్మ ఆలయం హుండీని లెక్కించగా 1లక్ష 36 వేల రూపాయలు ఆదాయం వచ్చిందని ఆలయ అధ్యక్షులు కే ప్రసాద్ తెలిపారు. ఈ వచ్చిన ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి ఖర్చు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉపాధ్యక్షులు రంగనాథ మొదలి, ద్రౌపది దేవి ఆలయ మాజీ అధ్యక్షులు, ఆలయ అధ్యక్షులు సోము, తులసి, మధు, భరత్ పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి -విజయపురం (నగరి) : పట్టణ పరిధి వేల్‌నగర్‌లోని శ్రీ మహామునేశ్వర స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు సోమవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం గణపతి హోమం, కలశ అభిషేకం, మహా అభిషేకం, మహా దీపారాధన నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదానం చేశారు. ఈ వేడుకల్లో ఆలయ నిర్వాహకులు మధన శ్రీనివాసన్, అర్చకులు వెంకట సుబ్రహ్మణ్యం, దుర్గాప్రసాద్ స్వామి పాల్గొన్నారు.

నూతనంగా ఎంపికైన రోటరీ క్లబ్ సభ్యులు

రోటరీ క్లబ్ అధ్యక్షుడిగా నానుబాల గణేష్

ప్రజాశక్తి -పుంగనూరు: రోటరీ క్లబ్ నూతన అధ్యక్షుడిగా నాన బాలగణేష్, కార్యదర్శిగా సి ఎస్ రాజారెడ్డి లను ఎన్నుకున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం రాత్రి పట్టణంలోని రాఘవేంద్ర కల్యాణ మండపంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెంగళూరు రోటరీ ఇంటర్నేషనల్ నుండి రోటరీ డిస్టిక్ గవర్నర్ నామిని డాక్టర్ హరిణి రవీంద్రనాథ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రెసిడెంట్‌కు రోటరీ కాలర్ అందించి, అధికారికంగా ప్రకటించారు. రోటరీ క్లబ్ సభ్యులుగా డాక్టర్ విజయ్ కుమారి, డాక్టర్ ప్రభాకర్ , డాక్టర్ శరన్ కుమార్ ,పూల త్యాగరాజు ఈ ఎస్ భాస్కర్,భాస్కర్ జెట్టి ,ఎస్వీట్ కిషోర్, అనిల్, జాన్ నాగిరెడ్డి, సురేష్, ఆవుల హరిప్రసాద్, మునిరాజా, భాస్కర్ రెడ్డి, అర్థాలి, వేణుగోపాల్ రాజు, రవి కిషోర్, డాక్టర్ హరి గోపాల్, కృష్ణ కుమార్ ,సుధాకర్ రెడ్డి, సత్య చారి, పి ప్రవీణ్, ఇట్టా శ్రీధర్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్ష, కార్యదర్శిని ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ రోటరీ కార్యక్రమాలను పుంగనూరు నియోజకవర్గంలో మారుమూల పల్లెలకు కూడా విస్తరించి , ఐ క్యాంపులు, రక్తదాన శిబిరాలు ,వెటర్నరీ క్యాంపులు, వైద్య శిబిరాలు, క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ జిల్లా అధికారులు పిఎస్ చైతన్య , హేమచంద్ర మాగం, రామ్మోహన్ రెడ్డి, హాజరై రోటరీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రవాణా సమస్యలు మా దృష్టికి తేవాలని ఫోను నెంబరుకు 9959225678 ఫోన్ చేయాలని సూచించారు.

జేఎల్‌ఎంల నిరసన

ప్రజాశక్తి -పుంగనూరు: దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న జూనియర్ లైన్‌మ్యాన్‌ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఆ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. పుంగనూరు ఏపీ ఎస్పీడీసీఎల్ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలతో సోమవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జేఎల్‌ఎం గ్రేడ్ 2 లకు పాత సర్వీస్ రూల్స్ ప్రకారం అసిస్టెంట్ లైన్‌మ్యాన్‌గా ఉద్యోగోన్నతి కల్పించాలన్నారు. వివక్షపూరిత సర్వీస్ రూల్స్ రద్దుచేసి ఏపీఎస్ఈబి సర్వీస్ రూల్స్ అమలు చేయలన్నారు. అక్టోబర్ 2019 నుంచి సచివాలయ ఉద్యోగులుగా అమల వుతున్న అన్ని రకాల సెలవులు, అలవెన్సులు ఇప్పించాలని కోరారు.

లోగో, కరపత్రం ఆవిష్కరిస్తున్న అర్బన్ సీఐ సుబ్బరాయుడు

కరాటే అకాడమీ ప్రారంభోత్సవానికి కలెక్టర్

ప్రజాశక్తి -పుంగనూరు: ఈ నెల 27వ తేదీ నిర్వహించనున్న మహేష్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ప్రారంభోత్సవానికి కలెక్టర్ సుమిత్ కుమార్‌ను ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు కరాటే మాస్టర్ మహేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా మహేష్ మార్షల్ ఆర్ట్స్ లోగో, కరపత్రాన్ని అర్బన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుబ్బరాయుడు సర్కిల్ కార్యాలయంలో ఆవిష్కరించారు. పుంగనూరులో ప్రారంభించనున్న కరాటే అకాడమీలో విద్యార్థిని విద్యార్థులకు కరాటేలో ప్రత్యేక శిక్షణ ఇస్తూ జాతీయ, అంతర్జాతీయ కరాటే పోటీల్లో పాల్గొనే విధంగా ప్రోత్సాహం అందిస్తుందన్నారు. అకాడమీ ప్రారంభోత్సవానికి కలెక్టర్ సుమిత్ కుమార్, అడిషనల్ ఎస్పీ రాజశేఖర్ రాజులు హాజరవుతారని తెలిపారు.

లంపీ స్కిన్ టీకాలు వేయించాలి

- పశు వైద్యాధికారి చంద్రశేఖర్

ప్రజాశక్తి-గుడిపల్లి: గుడిపల్లి మండలంలోని పాడి పశువుల రైతులు లంపీ స్కిన్ టీకాలు తప్పక వేయించాలని పశువైద్యాధికారి చంద్రశేఖర్ పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ లంపీ స్కిన్ వ్యాధి రాకుండా పాడి పశువులకు ముందుగా ప్రభుత్వం ద్వారా ఉచితంగా ఈ టీకాలు వేస్తున్నారని ప్రతి పాడి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సోమవారం కోటపల్లిలో పశువులకు ఈ టీకాలను వేశామని ఆయన తెలిపారు.

క్షయను నిర్మూలిద్దాం

ప్రజాశక్తి-తవణంపల్లి: తవణంపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి ప్రియాంక ఆధ్వర్యంలో క్షయ వ్యాధిని నిర్మూలిద్దాం..' అంటూ టిబి ముక్త భారత్ అభియాన్‌ను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యేక జనాభా కింద 60 సంవత్సరాల పైబడిన వారు చక్కర వ్యాధిగ్రస్తులు పొగ, మందు తాగే అలవాటు ఉన్నవారు క్షయ వ్యాధి బాధితుని ఇంటిలో సభ్యులకు డిజిటల్, ఎక్స్రే ద్వారా 150 మందికిలో 15 మంది అనుమానితులను గల్ల పరీక్ష కేంద్రంలో రక్త పరీక్ష చేసి ఫలితం తెలుపుతారన్నారు. ఎవరికైనా రెండు వారాల పైబడి దగ్గు, జ్వరం, ఆకలి లేకపోవడం ఇలాంటి లక్షణాలు ఉంటే వెంటనే ఎక్స్‌రే, గల్ల పరీక్ష చేసుకొని ప్రభుత్వం అందించే మందులను 6 నెలలు వాడితే టీబీ పూర్తిగా నయమవుతుందని ప్రభుత్వం నెలకు రూ. వెయ్యి రూపాయలు చొప్పున వ్యాధి సోకిన వారికి 6 నెలలు డిబిట్ జమ చూడలేరని వైద్యాధికారి ప్రియాంక తెలిపారు. ఈ కార్యక్రమంలో టిబి సూపరువైజర్ శివకుమార్ సిహెచ్ఓ జ్ఞాన శేఖర్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు వేలం పాట

ప్రజాశక్తి-గుడిపల్లి: గుడిపల్లి మండలంలోని గుడిబంక కొండపై నెలకొన్న శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు సందర్భంగా... ఆలయ లడ్డు ప్రసాదాలు, తల నీలాలు, అంగుళ్ల గేటు వేలంపాట మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వాహక అధికారి కమలాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నేడు మంగళవారం బహి రంగ వేలం ప్రకటన ఉదయం 10:30 గంటలకు నిర్వహిస్తున్నారని ఆసక్తి గలవారు పదివేల రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని ఆయన పేర్కొన్నారు.

నేడు 'డయల్ యువర్ డిఎం'

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు డిపోలో మంగళవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటలు వరకు వేలం పాట నిర్వహిస్తామని డిపో మేనేజర్ స్వామి తెలిపారు. పలమనేరు డిపో పరిధిలోని ప్రయాణికులకు వున్న ఇబ్బందులు, సమస్యలు ఏవైనా వుంటే 'డయల్ యువర్ డిఎం'కు తెలుపవచ్చున్నారు.

ప్రధాన నిందితుడు భరత్ అరెస్ట్

- స్మగ్లింగ్‌కు ఉపయోగించిన జేసీబీ స్వాధీనం
- మిగిలిన వారినీ పట్టుకుంటాం
- డీఎస్పీ సయ్యద్ మహమ్మద్ అజీజ్

పోలీసుల అదుపులో ప్రధాన నిందితుడు

ప్రజాశక్తి -విజయపురం (నగరి): ఇసుక తరలిస్తున్న స్మగ్లింగ్ ముఠా గుట్టును నగరి పోలీసులు ఛేదించారు. ఇప్పటికే ఏడు టిప్పర్లను పట్టుకొని ఏడుగురు డ్రైవర్లను అదుపులోకి తీసుకున్న వారు సోమవారం ప్రధాన పాత్రదారి వేల్ అండ్ కో నిర్వాహకుడు భరత్‌ను అరెస్టు చేశారు. డీఎస్పీ సయ్యద్ మహమ్మద్ అజీజ్ కథనం మేరకు.. స్టోన్ డస్ట్ ముసుగులో ఇసుకను తరలిస్తున్న ఒక ముఠాను నగరి పోలీసులు చాకచక్యంగా పట్టుకొని ఏడు టిప్పర్లు, ఏడు డ్రైవర్లను అదుపులోకి తీసుకోవడంతో పాటు ఇసుక స్మగ్లింగ్‌లో ప్రధాన నిందితుడు ఆచూకీ నిమిత్తం సీఐ విక్రమ్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయగా వారికి అందిన సమాచారం మేరకు ఉదయం 9 గంటలకు నగరి-తిరుత్తణి రోడ్ లోని కీలపట్టు జంక్షన్ వద్ద భరత్ ని అరెస్ట్ చేశారు. అతను వేల్ అండ్ కో క్రషర్‌లో స్టోన్ డస్ట్ చల్లడానికి వినియోగించిన జేసీబీని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ప్రధాన నింధితున్ని పట్టుకున్నామని త్వరలో భాగస్వాములైన ఇతర నిందితులను కూడా పట్టుకుంటామని డీఎస్పీ తెలిపారు. ఇసుక అక్రమ రవాణాకు తోడ్పాటు చేసిన వేల్ అండ్ కో క్రషర్ యాజమాన్యం పైన చట్ట పరమైన చర్య తీసుకోవడంతో పాటు సంబంధిత శాఖకు తగు చర్య నిమిత్తం సిఫారసు చేశామన్నారు. ఇసుకతో పాటు అరెస్టు చేసిన ఏడుగురు నిందితులను నగరి కోర్టులో ఇన్‌చార్జ్ మెజిస్ట్రేట్ జానకి ఎదుట హాజరు పరచగా వారికి ఈ నెల 28 వరకు రిమాండ్ విధించా రన్నారు. సత్యవేడు సబ్‌జైలుకు వారిని తరలించామన్నారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరచిన నగరి ఎస్ఐ విక్రమ్, సిబ్బంది గజేంద్ర, అశోక్, పురుషోత్తం, శేఖర్, ఇంద్ర కుమార్, కిశోర్ రమేష్, గణేష్ రెడ్డిని డీఎస్పీ అభినందించారు.

ఏపీ అభివృద్ధి టిడిపితోనే సాధ్యం: ఎమ్మెల్యే



ప్రజాశక్తి -బంగారుపాలెం: ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ అన్నారు. సోమవారం మండలంలోని టేకు ముందా, కీర మంద, మొగిలి, తుంబ పాల్యం, ఈచినేరి పల్లి , తుమ్మకుప్పం గ్రామాల్లో టిడిపి ముందడుగు కార్యక్రమం మండల అధ్యక్షులు ధరణి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళి మోహన్ మాట్లాడుతూ అధికారం చేపట్టిన ఒక సంవత్సరం వ్యవధిలోనే ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జనార్ధన గౌడ్, సర్పంచ్ కొక ప్రకాష్ నాయుడు, మాజీ సర్పంచ్ కోదండ యాదవ్, నాయకులు హేమచంద్ర నాయుడు ,ఎగిడి భాస్కర్, శ్రీనివాసులు, హరి ,రమేష్ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రారంభోత్సవం

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మండల టిడిపి అధ్యక్షులు బియం కిషోర్ గౌడ్ సోమవారం ప్రారంభించారు. తీర్థం గ్రామంలో రూ.9 లక్షలతో చేపట్టిన సిసి రోడ్ నిర్మాణాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మండల నాయకులతో కలిసి ఇంటింటికి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రతి ఇంటి కీ సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకుని కరపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యం శెట్టి, బి కృష్ణప్ప, గోవింద్ స్వామి, రమేష్, శ్రీనివాస్ మూర్తి, విశ్వనాథ్ , పంచాయతీ వైస్ సర్పంచ్ మాబు సాహెబ్ , పంచాయతీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి మోసాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- 'బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ'లో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

మాట్లాడుతున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి - రొంపిచర్ల: హామీల పేరుతో ప్రజలను దగా చేసిన కూటమి ప్రభుత్వ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. గ్రామాల్లో వైసిపిని బలోపేతం చేసిన కార్యకర్తలకు భవిష్యత్తులో పెద్దపీట వేస్తామని ఆయన ర్కొన్నారు. రొంపిచర్ల మండలం పెద్ద గొట్టిగల్లు పంచాయతీలోని విఎంఆర్ కల్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన 'బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా విస్మరించారన్నారు. ఎన్నడూ లేని విధంగా కనివిని ఎరుగని రీతిలో టిడిపిపై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంపైనే అయినా ప్రజలకు మేలు చేసిందేమీ లేదన్నారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన చంద్రబాబుకు రైతు సమస్యలు కనబడడం లేదా? అని విమర్శించారు. తల్లికి వందనం పథకంలో విద్యార్థులకు రూ.13,200 కోట్లు నిధులు ఖర్చు చేయాల్సి ఉండగా రూ.3000 కోట్లు మాత్రమే ఖర్చు చేసి విద్యార్థులను మోసం చేశారన్నారు. తాను అధికారంలో ఉన్నప్పుడు ప్రజాసేవ చేశానే తప్ప, దాడులు, దౌర్జన్యాలు డబ్బులు వసూలు చేయడం ఎన్నడూ జరగలేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో పుంగనూరు నియోజకవర్గంలో తాగునీటి ట్యాంకులు మంజూరు అయితే వార్డ్ నిర్మాణానికి ఎవరూ ముందుకు రాక పోయినా తానే ముందుకు వచ్చి నష్టపోయి తాగునీటి ట్యాంకులను పూర్తి చేశానన్నారు. ప్రతి ఇంటికి తాగునీరు అందించడమే తన తన ధ్యేయంగా కృషి చేశానని అన్నారు. ఈ సభలో వారణాసి వారి పల్లికి చెందిన టిడిపి నాయకులు పి నాగరాజా, ఎం మహేష్ కార్యకర్తలతో కలిసి పెద్దిరెడ్డి సమక్షంలో వైసిపి కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శులు అనిషారెడ్డి, పెద్దిరెడ్డి, సలీం బాష, రొంపిచర్ల ఎంపీపీ చిచిలి పురుషోత్తం రెడ్డి, జెడ్‌పిటిసి రెడ్డిశ్వర్ రెడ్డి, పార్టీ నాయకులు కోట వెంకటరమణ, కరీముల్లా, మహబూబ్ బాషా, అల్లా బక్షు, గురు, బావాజీ, ప్రేమానందం, రవీంద్ర, వెంకటరత్నం పలువురు ఎంపీటీసీ లు, సర్పంచులు వైసిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కేసులకు భయపడేది లేదు: వైసిపి

గుడిపాల: సంక్షేమ పథకాలు అమలు చేయడం మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తప్ప దేశంలో ఇంకెవరూ అమలు చేయలేరని మాజీ ఎంపీ రెడ్డప్ప, వైసిపి చిత్తూరు నియోజకవర్గ ఇన్‌చార్జి విజయానందరెడ్డి అన్నారు. సోమవారం గుడిపాల మండలంలోని నరహరిపేటలో చంద్రబాబు మ్యానిఫెస్టోను గుర్తుకు తెస్తూ 'బాబు ష్యూరిటీ-మోస గ్యారెంటీ'ని వైసిపి మండల అధ్యక్షులు ప్రకాష్, స్థానిక సర్పంచ్ రజనీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ రెడ్డప్ప, చిత్తూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ విజయానంద రెడ్డి మాట్లాడుతూ కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడాది అక్రమ కేసులకు వైసిపి కార్యకర్తలు, నాయకులు భయపడరన్నారు. అనంతరం చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ క్యూఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మధుసూదన్, మధు రెడ్డి, కలై అరసి, సుధాకర్ నాయుడు, యోవాన్, జయకొడి, దీన దయాలన్, మోహన్ సామూవేల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇసుక, మైనింగ్, లిక్కర్ దోచుకున్నదెవరు?

- బాబు వెంటే నందమూరి వంశం
- అరాచకాలు సృష్టించింది వైసీపీనే
- టిడిపి నాయకుల ధ్వజం

మాట్లాడుతున్న మాధవరెడ్డి

ప్రజాశక్తి -పుంగనూరు : 'గత వైసిపి పాలనలో ఇసుక, మైనింగ్, లిక్కర్ దోచుకున్నది మీ ప్రభుత్వం కాదా? నేడు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు మాటలు మాట్లాడడం సరికాదు' అని టిడిపి బీసీ సంఘం రాష్ట్ర నేత శ్రీకాంత్ మండిపడ్డాడు. బాబు ష్యూరిటీ మోసం- గ్యారంటీ' అనే కార్యక్రమాన్ని వైసిపి నిర్వహించి కూటమి ప్రభుత్వాన్ని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విమర్శించడంతో సోమవారం టిడిపి ఘాటుగా స్పందించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీకాంత్ మాట్లాడుతూ వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఇసుకలో ఎంత దోచుకున్నారో మీరే చెప్పాలన్నారు. వైసిపి మేనిఫెస్టోలో మద్య నిషేధం చేస్తామని చెప్పారే మీరు ఎంత వరకు అమలు పరిచారని ప్రశ్నించారు. చంద్రబాబు మద్యపాన నిషేధం కోట్లు పొడిచారని ఆరోపిస్తున్నారే మీ పాలనలో జరిగిన లిక్కర్ మాఫియాలో త్వరలో లెక్కలు తేల నున్నాయని ఇప్పటికే ఈడి దర్యాప్తు పూర్తి చేస్తుందని చెప్పారు. పుంగనూరు నియోజకవర్గంలో అరాచకాలు సృష్టించింది అలజనులు రేపింది మీ నాయకత్వం అని మర్చిపోయారా? అని ప్రశ్నించారు. 2018లో టిడిపి అధికారంలో ఉన్నప్పుడే తంబళ్లపల్లి ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి నేతృత్వంలో స్థానిక కౌన్సిలర్‌గా ఉంటున్న మా ఇంటిపై పెట్రోల్ పోసి నిప్పంటించింది మరిచిపోయారా? ఇప్పుడు నీతులు మాట్లాడుతున్నారా?' అని నిలదీశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిందని చెప్పిన పథకాలన్నీ తుచ తప్పకుండా అమలు చేశామని మేము భయం, భక్తితో సేవ చేస్తున్నామని చెప్పారు. అధికారం ఉన్నప్పుడు అహంకారం ప్రదర్శించే వారిని ఇప్పుడు అదే తీరులో ఉంటే ఇది మీకు తగునా' అని విమర్శించారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న మీరు స్థాయి మరిచి మాట్లాడడం సరికాదన్నారు. అరాచ కాలు ఎదుర్కొని నిలబడ్డామని 40 వేలు ఉన్న మెజారిటీ ఆరు వేలుకు వచ్చిన మీకు గుర్తుకు రాలేదా?' అన్నారు. ఈ సమావే శం లో టిడిపి రూరల్ అధ్యక్షుడు మాధవరెడ్డి, పట్టణ పై మాన్ కమిటీ సభ్యులు సివిరెడ్డి, సయ్యద్ సుహెల్ బాష, జనసేన నాయకులు విరూపాక్షి పాల్గొన్నారు.

హోంగార్డ్ కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరులో హోంగార్డ్స్ యూనిట్‌లో 2025 ఏప్రిల్ 25వ తేదీన విధులు నిర్వహిస్తూ అనారోగ్యం కారణంగా మరణించిన సురేంద్ర బాబు సతీమని ఆర్తికి ఎస్పి మణికంఠ చందోలు సోమవారం ఆర్థిక సాయం అందజేశారు. హోం గార్డ్ వన్ డే శాలరీ కాంట్రిబ్యూషన్ ఫండ్ నుంచి రూ.3,50,000ల చెక్కును ఆర్ఐ హోంగార్డ్స్ చంద్రశేఖర్ సమక్షంలో అందించారు. మృతుని కుటుంబానికి భరోసా ఇస్తూ పోలీస్ శాఖ తరపున వారి కుటుంబానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ఎస్పీ తెలిపారు.

క్రీడా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్ : కూటమి ప్రభుత్వం ఏడాదిలో అందించిన సుపరిపాలనను వివరిస్తూ, ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్. సోమవారం చిత్తూరు నగరపాలక పరిధిలో 20, 23, 25 వార్డుల పరిధిలో స్థానిక టిడిపి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజలకు కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు క్రీడా సామగ్రిని ఎమ్మెల్యే అందించారు. కార్యక్రమంలో మేయర్ ఎస్.అముద, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు పాల్గొన్నారు.

రెడ్డి అభ్యుదయ సంక్షేమ సంఘం ఎన్నిక

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు నియోజకవర్గంలో రెడ్డి అభ్యుదయ సంక్షేమ సంఘం (రాస్) నూతన కార్యవర్గాన్ని సోమవారం మధ్యాహ్నం ఎన్నుకున్నారు. అందులో భాగంగా నియోజకవర్గ రెడ్డి కుటుంబ సభ్యులు పలమనేరు లయన్స్‌క్లబ్ లో సమావేశమై ఏకగ్రీవంగా అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకున్నారు. రెడ్ల అభ్యుదయం కోసం వారి సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం నూతన కార్యవర్గం పనిచేస్తుందని రెడ్డి సోదరులందరూ ఆకాంక్షించారు.

క్రైం న్యూస్

మేకలను నిర్బంధించాడని కత్తితో దాడి

ప్రజాశక్తి -బంగారుపాలెం: మేకలను నిర్బంధించినందుకు కత్తితో దాడి చేసిన సంఘటన సోమవారం మండలంలోని తుంబుకుప్పంలో చోటుచేసుకుంది. సిఐ కథనం మేరకు.. గ్రామానికి చెందిన మహబూబ్ బాష ఆదివారం రోజు రామ్ విలాస్ తోటలోకి మేకలు తోలాడు. రామ్ విలాస్ మేకలను బంధించాడని తెలుసుకున్న మహబూబ్ బాషా గ్రామస్తులతో పంచాయితీ నిర్వహించారు. దీనిపై పెద్దలు మాట్లాడి సర్దుబాటు చేసిన తర్వాత వెళ్లిపోయారు. తిరిగి సోమవారం ఉదయం ఇద్దరూ ఎదురు పడడంతో ఇద్దరి మధ్య మాటామాటా పెరిగి మహబూబ్ బాషా వద్ద వున్న కత్తితో రామ్ విలాస్ కాలు, చెయ్యి పై కత్తితో నరకడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి బంగారుపాళ్యం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స చేపట్టి మెరుగైన చికిత్స కోసం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

అంతర్రాష్ట్ర రైలు దోపిడీ దొంగలు అరెస్ట్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: గత కొన్ని నెలలుగా, గుంతకల్ రైల్వే జిల్లా పరిధిలో అనేక రైలు దోపిడీ సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ దోపిడీ ముఠా సభ్యులు రైళ్లను నిర్మానుష్య ప్రాంతాల్లో ఆగిపోయేలా చేయడం కోసం సిగ్నల్ బాక్స్‌లోని వైర్లను కత్తిరించడం ద్వారా సిగ్నల్స్‌ను టాంపరింగ్ చేయడం వంటి పద్ధతిని అనుసరించేవారు. సాధారణంగా తెల్లవారు జామున 2 నుంచి 4 గంటల మధ్య ఈ దోపిడిలు జరిగేవి. ముఖ్యంగా స్లీపర్, జనరల్ కోచ్‌లలో కిటికీల పక్కన కూర్చున్న మహిళలను లక్ష్యంగా చేసుకుని బంగారు చైన్లు, మొబైల్ ఫోన్లు, ఇతర విలువైన వస్తువులను లాక్కునేవారు. కొన్ని సందర్భాల్లో కోచ్‌ల్లోకి చొచ్చుకువచ్చి ప్రయాణికులను కత్తులతో బెదిరించడం కూడా జరిగింది. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు, డీఐజీ రైల్వేస్ సత్య యేసుబాబు, గుంతకల్ ఎస్ఆర్పీ రాహుల్ మీనా పర్యవేక్షణలో ప్రత్యేక ఆపరేషన్ ప్రారంభించారు. ఈ ఆపరేషన్‌కు తిరుపతి డీఎస్ఆర్పీ హర్షిత నేతత్వంలో ఈ ప్రత్యేక బందాలు మహారాష్ట్రలోని సోలాపూర్, పూణే ప్రాంతాలలో వివిధ స్థలాల్లో గాలింపు చేపట్టాయి. విశ్వసనీయ సమాచారం ఆధారంగా సోమవారం మహారాష్ట్రకు చెందిన జలిందర్ (50), కొహినూర్ నవనత్ పవార్ (24) రేణిగుంట పట్టణంలో ఈ ముఠాకు చెందిన ఇద్దరు ప్రధాన నిందితులను అరెస్టు చేశారు. అరెస్టు సమయంలో నిందితుల వద్ద నుండి రెండు వైర్ కట్టర్స్, రెండు కత్తులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే మిగిలిన ముఠాన భ్యుల వ ట్టి వే త క్ం, సుమారు 242 గ్రాముల బంగారు ఆభరణాల స్వాధీనం కోసం పోలీసులు చర్యలు కొనసాగుతున్నాయి.

IN THE COURT OF THE X ADDL. DISTRICT JUDGE CUM MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL: TIRUPATI
M.V.O.P. No. 77 of 2024

K. Khasim and another ...Petitioners
Vs
G. Koteswaran and others ...Respondents

NOTICE TO RESPONDENT NO. 1

G. Koteswaran S/o Govindarajulu, residing at D. No. 5-88, Chamundeswari, Doddipalli, Chittoor town and mandal, Chittoor district.

Please take notice that the above OP was filed by the petitioners under section 166 (1) (c) of M.V. ACT for grant of compensation of Rs.5,00,000/-, for the death of their son in a motor accident occurred on 30.07.2019 at about 01.00 P.M. in front of their house, near Maszid, Indiramma colony, Rompicherla, caused by the driver of the tractor and trailer bearing Nos. AP 39 J 7895 & AP 39 AL 0807 respectively. The above op is posted to **07.08.2025** for your appearance. Please attend on that day at 10.30 A.M. personally or through your advocate before the above court and file your objections, if any. otherwise the matter will be decided ex parte.

Hearing date; 07.08.2025

M. SREEDHAR REDDY
Advocate for the petitioners, Tirupati.

IN THE COURT OF THE HON'BLE III-ADDITIONAL DISTRICT JUDGE :: TIRUPATI
I.A.NO. 582 of 2024
I.A.No. 428 of 2023
A.S No. of 2023
O.S. No. 247 of 2013

Between:
M.Subramanyam Reddy ...Petitioner/Appellant
And:
T. Surendra Naidu & 4 Others ...Respondents

NOTICE TO RESPONDENTS NO.1 to 3 AND 5

R-1. T. SURENDRA NAIDU
Son of Late T. Krishnama Naidu,
R-2. T. MADHU BABU
Son of Late T. Krishnama Naidu,
R-3. T. RAJA NAIDU,
Son of Late T. Krishnama Naidu,
R-5. SMT T.LAKSHMAMMA
Wife of T. Krishnama Naidu,
All are residing at D.No.9-10,SV Nagar, P.Kothakota,Puthalapattu Mandal, Chittoor District

Sir, Please take Notice that the above I.A.No.582 of 2024 filed by the petitioner to set aside the disimissal order passed in I.A.No.428 of 2023 in unnumbered Appeal Suit and same is posted to your appearance on **06-08-2025.** Hence your are directed to appear before the above said court on **06-08-2025 at 10.30 A.M** either in person or through your advocate and file your objections if any. If you failed to do so the matter will be set exparte in your absence.

C.MUNEESWAR REDDY
Advocate for Petitioner/Appellant
TIRUPATI

IN THE COURT OF THE II ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION),CHITTOOR
O.E.P.No.50 of 2019
O.S.No. 529 of 2016

Between :
B. Vamsee Kumar ...Decree Holder
And :
B. Punyavathi ..Judgment Debtor

PROCLAMATION OF SALE/ AUCTION NOTICE

The schedule mentioned Immovable Properties in respect of O.E.P. No. 50 of 2019 in O.S. No. 529 of 2016 is going to be auctioned before the above said court on **29-07-2025 in between 10-30 A.M. to 5-00 P.M.** The intending bidders may participate in the auction on the said court on the above said date and time.

SCHEDULE

Sri Balaji Registration District–Tirupati-Pakala Sub-District-Puthalapattu Mandal - P.Vaddepalle Panchayat- P. Vaddepalle Revenue Village Accounts - Dry Lands situated as follows.

1.S. No. 408-2B2 Extent Ac. 0.55 cents
2.S. No. 408-2F Extent Ac. 0.22 cents
3.S. No. 408-2A Extent Ac. 0.47 cents
4.S. No. 405-A Extent Ac. 1.59 cents

Total Extent of Ac. 2.83 cents

In this excluding 1,916 square yards which was sold by Late B.S. Balaji under Saledeeds, Dated 18-01-2016 and 06-06-2016 respectively.

The remaining extents are situated within the following boundaries;
East – Land of C. Subramanyam Naidu; West – Lands of Chinnikrishnam Naidu and Srinivasulu Naidu; North- Cart track, Usha Rani Land; South- Channal.

Decree Holders value of the Property Rs. 4,25,000-00
Field Assistant value of the property Rs. 14,15,000-00
Market Value of the Property Rs. 70,75,000-00
Judgment Debtor's Value -NIL-
Encumbrances-NIL

V.M.SREENIVASULU,
Adcocate for Decree Holder, Chittoor.